







అభివృద్ధితోపాటు స్వచ్ఛంద సేవ

కార్పొరేటర్ పావనివినయ్ కుమార్



చిక్కడపల్లి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): గాంధీనగర్ డివిజన్‌లో ప్రజాభివృద్ధి కార్యక్రమాలతోపాటు తమ నీవి స్వచ్ఛంద సంస్థ ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ తెలిపారు. డివిజన్‌ను నగరంలోనే ఆదర్శంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు ఎంతో కృషి చేస్తున్నట్లు వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంతోపాటు అనేక ప్రజాభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి, పూర్తిచేసినట్లు వివరించారు. పార్కుల సుందరీకరణతోపాటు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డా.కె. లక్ష్మణ్ సహకారంతో కమ్యూనిటీహాళ్ళ అభివృద్ధి, అశోక్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్‌ను నూతన భవనం నిర్మించినట్లు తెలిపారు. జవహర్‌నగర్ కమ్యూనిటీహాల్ అభివృద్ధి, రెండో అంతస్తు నిర్మాణం పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని వివరించారు. అశోక్‌నగర్ నుంచి దోలమగూడను కలుపుతూ నిర్మిస్తున్న వంతెనతో చిక్కడపల్లి నుంచి నేరుగా లిబర్టీకి వెళ్లవచ్చునని, వంతెన నిర్మాణపుపనులు చురుగ్గా సాగుతున్నాయని త్వరలో ఈ వంతెన వినియోగంలోకి వస్తుందని కార్పొరేటర్ పేర్కొన్నారు. తమ నీవి స్వచ్ఛంద సంస్థ ద్వారా డివిజన్‌లోని కమ్యూనిటీహాళ్లలో ఉచిత బ్యూటీషియన్, టైలరింగ్, మగ్గంవర్క్ తరగతులు జరుగుతున్నాయని, ఇప్పటివరకు 12 బ్యాచ్‌లకు శిక్షణ పూర్తయ్యిందని వివరించారు. డివిజన్‌లో అభివృద్ధిపనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్నామన్నారు. కాలనీలు, బస్తీలు, అపార్ట్‌మెంట్లలో తాగునీటి సమస్య లేకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ పనిచేస్తున్నట్లు పావనివినయ్ వివరించారు. ప్రధానంగా హుస్సేన్‌సాగర్ నాలా ప్రహరీ నిర్మాణం సందర్భంగా ఈ ప్రాంతాల వాసుల ఇళ్లు పోకుండా గోడను నిర్మించేలా చర్యలు తీసుకున్నామన్నారు. డివిజన్‌లో మరో గ్రంథాలయాన్ని నిర్మించేందుకు కృషి చేస్తున్నానని వివరించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డా.లక్ష్మణ్ సహకారంతో డివిజన్ మరింత అభివృద్ధి జరిగేలా కృషి చేస్తానన్నారు.

5,763 ఎంపీటీసీ, 566 జెడ్‌పీటీసీ స్థానాల్లో టీపీఆర్‌పీ పోటీ

- ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్



బర్కత్‌పుర, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో తొలి విడతగా జరగనున్న ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ(టీపీఆర్‌పీ) అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాల్లోని 5,763 ఎంపీటీసీలకు, 566 జెడ్‌పీటీసీలకు అభ్యర్థులను నిలబెడుతున్నట్లు ఆయన తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని స్థానాలకు పోటీ చేయాలని పార్టీ నిర్ణయించిందని, రెండో విడత జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 12,760 సర్పంచ్ స్థానాలకు తమ పార్టీ అభ్యర్థులను నిలబెడుతుందన్నారు. జిల్లాల వారీగా సమావేశాలు నిర్వహించి, అభ్యర్థుల ఎంపిక పూర్తి చేస్తామన్నారు. టికెట్ల కేటాయింపులో యువతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. నేటి యువత రాజకీయాల్లోకి రావాలని అవినీతి లేని తెలంగాణను నిర్మించుకోవాలన్నారు. బీసీలకు 9 జీవో ప్రకారం 42 శాతం టికెట్లు కేటాయిస్తున్నామని మహిళలకు కూడా టికెట్ల కేటాయింపులో ప్రాధాన్యం కల్పిస్తున్నామన్నారు. అభ్యర్థుల ఎంపిక చేపట్టి పూర్తిచేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రజలందరికీ దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు.

పెట్టుబడి పేరుతో సైబర్ మోసం

ముగ్గురు సైబర్ నేరగాళ్ల అరెస్ట్

చిక్కడపల్లి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్‌లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించిన నగరవాసిని మోసం చేసిన కేసులో ముగ్గురు సైబర్ నేరగాళ్లను చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. షైలార్ దేవ్‌పల్లికి చెందిన మహ్మద్ జహంగీర్ అహ్మద్(40), గోల్నాకకు చెందిన మహ్మద్ జహంగీర్ ఫహిమి అలియాస్ ఫరాజ్(27), మహ్మద్ అఫ్రోజ్ (20)లు కమీషన్ తీసుకొని సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలు సమకూర్చుతున్నారు. ఆన్‌లైన్‌లో పెట్టుబడి పేరుతో చిక్కడపల్లికి చెందిన మహిళను మోసం చేసిన సైబర్ నేరగాళ్లు ఆమె వద్ద నుంచి పలుదఫాలుగా రూ.94,800 కాజేశారు, బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న చిక్కడపల్లి పోలీసులు సాంకేతిక ఆధారాలతో బాధితురాలి డబ్బు జమ అయిన బ్యాంకు ఖాతాలను గుర్తించారు. బ్యాంకు ఖాతాలు సమకూర్చిన అహ్మద్, ఫరాద్, అఫ్రోజ్‌ను అరెస్ట్‌చేశారు. అహ్మద్‌పై మహారాష్ట్ర యూపీలో కేసులు నమోదైనట్లు పోలీసులు గుర్తించారు.






రేపు సంగీత విద్వాంసుడు పోపూరి శంకరశర్మ జయంతి

నల్లకుంట, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): సంగీత విద్వాంసుడు సరస్వతీ సంగీత విద్యాలయం వ్యవస్థాపకులు దివంగత పోపూరి శంకరశర్మ జయంతిని ఈనెల 3న నిర్వహిస్తున్నట్లు సంగీత శిక్షకురాలు మల్లాది యశస్విని తెలిపారు. బాగ్‌అంబర్‌పేటలోని శ్రీషిరిడీ ఆలయంలోలో సంగీత భక్తికచేరీ జరుగుతుందని పేర్కొన్నారు.







సీఎం నేతృత్వంలో రాష్ట్ర సమగ్రాభివృద్ధి

కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణగౌడ్



రాంనగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి తొలుపునూరి కృష్ణగౌడ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ ప్రజల ఆదరణ పొందుతున్నారన్నారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడంతో బీసీలందరూ కాంగ్రెస్‌కు అండగా నిలుస్తున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామీణ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీవైపు మొగ్గుచూపుతున్నారని పేర్కొన్నారు.

రాజకీయాలకతీతంగా అభివృద్ధికి కృషి

- దసరా పండగ ప్రజలందరికీ విజయాలను అందించాలి : ఎమ్మెల్యే ముఠా గోపాల్



ఎమ్మెల్యే గోపాల్, జైసింహను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నగర నాయకుడు సుధాకర్‌గుప్తా తదితరులు

రాంనగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): రాజకీయాలకు అతీతంగా ముషీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ముఠా గోపాల్ పేర్కొన్నారు. దసరా పండగ ప్రజలందరికీ విజయాలను అందించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. బుధవారం రాంనగర్‌లో బీఆర్ఎస్ నగర సీనియర్ నాయకుడు వెలిశెట్టి సుధాకర్‌గుప్తా, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో దసరా సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జైసింహను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానన్నారు. రాబోయే జూబ్లీహిల్స్, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో రాబోయే ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. యువజన నాయకుడు జైసింహ మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గం ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ల అధ్యక్షులు శంకర్‌ముదిరాజ్, శ్రీధర్‌రెడ్డి, వై.శ్రీనివాస్, నగర నాయకులు గోక నవీన్, వల్లాల శ్రీనివాస్‌యాదవ్, డి.రవియాదవ్, దీన్‌దయాల్‌రెడ్డి, ఎండీ.ఖదీర్, ఆర్.మోజేస్, సత్యవర్ధన్‌గుప్తా, కేశపురం అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను కలిసి దసరా పండగ శుభాకాంక్షలు తెలియజేస్తున్న కాకతీయ హైస్కూల్ కరస్పాండెంట్, బీఆర్ఎస్ నగర సీనియర్ నాయకుడు గోక నవీన్ తదితరులు

స్థానిక ఎన్నికల్లో బీజేపీకే ప్రజలు పట్టం

బీజేపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి



రాంనగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకే ప్రజలు పట్టంకడతారని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఓ.శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రజలకు ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. దీంతో ప్రజలందరూ ఈ ఎన్నికల్లో బీజేపీకి మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బుధవారం డీడీకాలనీలోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అధికార కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకపోవడంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే పరిస్థితి లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లను గందరగోళం చేసిందని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నందున బీజేపీ పట్ల ప్రజలందరూ సానుకూలంగా ఉన్నారన్నారు. జీఎస్టీ రేట్లు తగ్గిస్తూ మోదీ తీసుకున్న నిర్ణయం వల్ల సామాన్య ప్రజలతోపాటు వ్యాపార వర్గాలకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఇవన్నీ స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు అనుకూలంగా ఉంటాయని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ తమవంతు సహకారం అందిస్తున్నారని అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు నాయకత్వంలో రాష్ట్రంలో బీజేపీ బలమైన శక్తిగా ఎదుగుతుందన్నారు.

డీబీపీకి అగ్గిపెట్టె గుర్తు

కవాడిగూడ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): దళిత బహుజన పార్టీ(డీబీపీ) ఎన్నికల గుర్తుగా అగ్గిపెట్టెను రాష్ట్ర ఎన్నికల కమిషన్ కేటాయించిందని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.


వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవంలో జైసింహ, కేశపురం వరుణ్ తదితరులు


అంబర్‌పేట మహాకాళి ఆలయంలో మహిషాసురమర్దినిగా అమ్మవారు


బతుకమ్మకుంట మైసమ్మ ఆలయంలో మహిషాసురమర్దినిగా అమ్మవారు


ముషీరాబాద్‌లో మహిషాసురమర్దిని అలంకరణలో అమ్మవారి దర్శనం


ముషీరాబాద్ కమలానెహ్రూనగర్‌లో దుర్గామాతను పల్లకిలో ఊరేగించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాగేష్ ముదిరాజ్


మాజీ ఎంపీ వి.హనుమంతరావు ఐదు అడుగులతో ప్రత్యేకంగా తయారుచేయించిన రావణుడి బొమ్మ


జైస్వాల్‌గార్డెన్ కాలనీలోని మైసమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న బీజేపీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్, పుష్పలత దంపతులు

మహిషాసుర మర్దినిగా అమ్మవారు

అంబర్‌పేట, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో బుధవారం అమ్మవారు మహిషాసుర మర్దినిగా దర్శనం ఇచ్చారు. దేవీనవరాత్రి ఉత్సవాలు అంబర్‌పేట, బర్కత్‌పుర, కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, ముషీరాబాద్, కవాడిగూడ, రాంనగర్, చిక్కడపల్లి ప్రాంతాల్లో వైభవంగా జరుగుతున్నాయి. చిక్కడపల్లి పీఎస్‌లో, గాంధీనగర్ సెక్షన్ విద్యుత్‌శాఖ కార్యాలయంలో ఆయుధపూజ నిర్వహించారు. ముషీరాబాద్ మహాకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. వివేక్‌నగర్‌లో మహాపూర్ణాహుతిని కనులపండువగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్లు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారను.

- ముషీరాబాద్/అంబర్‌పేట/ బర్కత్‌పుర /కవాడిగూడ, గోల్నాక/ రాంనగర్/ చిక్కడపల్లి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి)


రాంనగర్ బ్రిడ్జి వద్ద గల బతుకమ్మ చౌక్ వద్ద సద్దుల బతుకమ్మ ఆడుతున్న మహిళలు


భోలక్‌పూర్ రంగానగర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన భోలక్‌పూర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బింగి నవీన్, నాయకులు శివముదిరాజ్, ఉమాకాంత్


ముషీరాబాద్ భరత్‌నగర్‌లో దుర్గామాతకు పూజలు చేసిన ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు గండి కృష్ణ, జి.రాజు, శ్రీనివాస్‌రావు


రాంనగర్ బ్రిడ్జి వద్ద గల బతుకమ్మ చౌక్ వద్ద జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలో పాల్గొన్న అఖిలపక్షం నేతలు శ్రీనివాస్, మాధవ్, విజయ్‌కుమార్‌యాదవ్, సాయికృష్ణ యాదవ్, బీఆర్ఎస్ నాయకుడు నాగేష్ ముదిరాజ్


కవాడిగూడ తాళ్లబస్తీలో బతుకమ్మలతో మహిళలు


భోలక్‌పూర్ ఇందిరానగర్‌లో దుర్గామాతకు పూజలు చేసిన బీజేపీ మహాకాళి జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్ తదితరులు


పార్శిగుట్టలో దుర్గామాతకు పూజలుచేసిన బీఆర్ఎస్ ఆరు డివిజన్ల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, వై.శ్రీనివాస్‌రావు, బల్లా శ్రీనివాస్‌రెడ్డి, శంకర్‌ముదిరాజ్, రాకేష్‌కుమార్, శ్యామ్, పార్టీ సీనియర్ నాయకులు శంకర్‌గౌడ్


చిక్కడపల్లి డాల్ఫిన్‌లేన్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాతమండపం వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి బంటారం యాదగిరిగౌడ్ తదితరులు


ముషీరాబాద్ మహాకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న ఆలయ కమిటీ చైర్మన్ నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్నం నాగభూషణం గౌడ్, జనిగె శ్రీనివాస్ యాదవ్, ఈవో మహేందర్‌కుమార్


భోలక్‌పూర్ భవానిశంకర ఆలయంలో మహిషాసుర మర్దిని అలంకరణలో అమ్మవారికి పూజలు చేసిన ఆలయ కమిటీ చైర్మన్ మేడి సురేష్‌కుమార్, ధర్మకర్తలు


ముషీరాబాద్ హజార్‌గల్లీలో దుర్గామాతకు పూజలు చేసిన బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, శ్రీధర్‌రెడ్డి, నర్సింగ్‌రావు


బాపూజీ నగర్‌లో దుర్గామాతకు పూజలు చేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎడ్ల హరిబాబుయాదవ్, వీరేష్ తదితరులు


చిక్కడపల్లి పీఎస్‌లో ఆయుధ పూజలో పాల్గొన్న ఏసీపీ రమేశ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ రాజునాయక్, డీఐ శంకర్, ఎస్ఐ అభిలాష్, మౌనిక, శివప్రసాద్ తదితర సిబ్బంది


మోతీమార్కెట్, చప్పల్‌బజార్‌లలో ప్రతిష్ఠించిన అమ్మవారి మండపాల వద్ద పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్ యాదవ్ తదితరులు - బర్కత్‌పుర, ఆంధ్రజ్యోతి.


నింబోలిఅడ్డ శ్రీమహంకాళి అమ్మవారి ఆలయం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, సత్యేందర్, నర్సింగ్‌యాదవ్, సుభాష్‌పటేల్, క్షీరసాగర్, భీమ్‌రాజ్ తదితరులు


చిక్కడపల్లి వివేక్‌నగర్ లోని ఆంజనేయ స్వామి ఆలయం ఆవరణలోని భవానిదేవి మందిరంలో జరుగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన మహా పూర్ణాహుతిలో పాల్గొన్న భక్తులు


1ఎంబి53 కాచిగూడ చప్పల్‌బజార్‌లో యంగ్ మెన్ అసోసియేషన్ ప్రతిష్ఠించిన అమ్మవారి మండపం వద్ద పూజలు నిర్వహిస్తున్న జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు, యంగ్‌మెన్ అసోసియేషన్ ప్రతినిధులు బండ సూరి, సాయిబాబా తదితరులు

హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

ముషీరాబాద్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): హిందూధర్మ పరిరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలి అని తెలంగాణ రాష్ట్ర ప్రముఖ్ బ్రహ్మయ్య చౌదరి అన్నారు. బుధవారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతజయంతి ఉత్సవాలలో భాగంగా భోలక్‌పూర్ హౌస్ వద్ద నిర్వహించిన సమావేశానికి బ్రహ్మయ్య చౌదరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ వంద ఏళ్లలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు దేశ అభివృద్ధికి ఎంతో కృషిచేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు బొగ్గు మురళి, బీజేపీ భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు, రాజశేఖర్, విశ్వేశ్వర్ బబ్లూ, బిజ్జి కనకేష్ కుమార్, మణికంఠం, శివ తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు.. అండగా ఉంటా:ఎమ్మెల్యే కాలేరు


అంబేద్కర్‌నగర్ ముంపు బాధితులకు బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

గోల్నాక, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): గోల్నాక డివిజన్ మూసీపరీవాక ప్రాంతమైన అంబేడ్కర్‌నగర్ ముంపు బాధితులకు 'అధైర్యపడొద్దు.. మీకు అండగా నేను ఉన్నాను' అని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ భరోసా ఇచ్చారు. బుధవారం అంబేద్కర్‌నగర్ ముంపు బాధితులకు ఎమ్మెల్యే అంబర్‌పేట తహసీల్దార్ హుస్సేన్, కార్పొరేటర్ ఇ.విజయకుమార్‌గౌడ్‌తో కలిసి బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట డిప్యూటీ తహసీల్దార్ బలరాం, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధానకార్యదర్శి భూపతి లక్ష్మణ్, నాయకులు పాల్గొన్నారు.

దసరా కానుకల పంపిణీ


కానుకలను అందజేసిన గాంధీనగర్ కార్పొరేటర్ పావని

చిక్కడపల్లి,అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ, ఆశావర్కర్లు, జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులకు గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ దసరా కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలు, పురుషులకు కానుకలను అందజేశారు. కార్పొరేటర్ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటు కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, నాయకులు నవీన్, శ్రీకాంత్, దామోదర్, నర్సింగ్‌రావు, ఉమేష్, ఆనంద్‌రావు పాల్గొన్నారు.

'స్థానిక' పోటీకి బీసీలందరూ సిద్ధం కావాలి: ఆర్.కృష్ణయ్య


మాట్లాడుతున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య

రాంనగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసేందుకు బీసీలందరూ సిద్ధం కావాలని ఎంపీ ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. బుధవారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో 18 బీసీ సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు అయిన నేపథ్యంలో బీసీ జాబితాలోని అన్ని కులాల వారు పోటీచేసి, ప్రజాప్రతినిధులుగా మారాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రభుత్వం నిష్పక్షపాతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. బీసీ సంఘాల నేతలు గుజ్జకృష్ణ, సి.రాజేందర్, కోల జనార్దన్, బర్క కృష్ణ, కోట్ల శ్రీనివాస్, మణికంఠ, రాజునేత, అనంతయ్య, రాందేవ్, మల్లేష్‌యాదవ్, జి.కృష్ణయాదవ్, కె.నర్సింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాంనగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో
నేడు దసరా జమ్మీ పూజ

రాంనగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): రాంనగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దసరా పండగను పురస్కరించుకుని గురువారం సాయంత్రం 5.30 గంటలకు అడిక్‌మెట్ డివిజన్ బాలాజీనగర్‌లోని పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయం ఆవరణలో దసరా, జమ్మీ పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్‌గుప్తా, నేతి సత్యనారాయణగుప్తా, వ్యవస్థాపక అధ్యక్షుడు కె.రాజశేఖర్ గుప్తా, సంఘం సభ్యులు ఎర్రం శ్రీనివాస్, ఎర్రం శేఖర్, నేతి లక్ష్మణ్, సత్యవర్ధన్, అంజయ్య, సముద్రాల శ్రీనివాస్, ప్రకాష్‌లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాంనగర్ పరిసర ప్రాంతాలలోని ఆర్యవైశ్య సభ్యులందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన

కాచిగూడ రైల్వే స్టేషన్ వద్ద సైబర్ క్రైం అధికారుల స్పెషల్ డ్రైవ్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): రోజురోజుకూ గణనీయంగా పెరుగుతున్న సైబర్ నేరాలను ఎదుర్కోవడానికి ముందస్తు ప్రయత్నాల్లో భాగంగా హైదరాబాద్ సిటీ పోలీసులు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నారు. బుధవారం కాచిగూడ రైల్వేస్టేషన్‌లో సైబర్ క్రైంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. సాధారణ ప్రజలతో పాటు ప్రతి రోజూ రైల్వే స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులకు తాజా సైబర్‌నేరాల ధోరణులు, డిజిటల్ ప్రపంచంలో భద్రతతో ఎలా ఉండవచ్చన్న అంశాలపై సైబర్ క్రైం పోలీసులు వివరించారు. వీటిలో ప్రధానంగా నకిలీ ఆర్‌టీఓ చలాన్‌లు, పీఎం కిసాన్ యోజన, వాటర్‌బోర్డు సేవలకు సంబంధించి నకిలీ సేవలు, హానికరమైన ఏపీకే ఫైల్స్‌తో ఎలా మోసాలు చేశారో ప్రజలకు అవగాహన కల్పించారు. డిజిటల్ అరెస్టు లేదా ఆన్‌లైన్ దర్యాప్తు వంటి బెదిరింపులను అస్సలు నమ్మవద్దని, తెలియని కాల్స్‌కు సమాధానం ఇవ్వవద్దని, అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయడం మానుకోవాలని, డెబిట్, క్రెడిట్ కార్డుల వివరాలు, లేదా ఓటీపీ తెలియని వ్యక్తులతో అసలు పంచుకోవద్దని సూచించారు. సైబర్ నేరాలకు సంబంధించి ఎవరైనా బాధితులు ఉంటే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబరు సమాచారం ఇవ్వాలని, అత్యవసర పరిస్థితుల్లో 871266171 నంబర్‌లో సైబర్ క్రైమ్ యూనిట్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.